చంద్రమౌళి నగర్‌లో అంత్యక్రియలకు ఆపసోపాలు

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు చంద్రమౌళి నగర్ లో గిరిజనుల అంత్యక్రియలకు ఆపసోపాలు పడుతున్నారు. ముఖ్యంగా దారి లేక తీవ్ర ఇబ్బందులు పడడంతో పాటు రోడ్డు బురద మయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై మండల అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పరిష్కారం కావడం లేదంటూ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అంత్యక్రియలు జరుపుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్యామని వాపోతున్నారు. వర్షా కాలంలో ఎక్కడ జారి పడిపోతారో అని భయాందోళన వ్యక్తం చేసున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 7, ఆగస్టు -2025 4 పేజీలు

పేదలకు రూ.5కే టిఫిన్, భోజనం

అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపనలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు : కూటమి ప్రభుత్వం పేదవాడికి పట్టెడు అన్నం పెట్టేందుకై ఐదు రూపాయలకే టిఫిన్, ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేస్తుందని అందుకోసంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసిందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కనే అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ముత్తుకూరులో అన్నక్యాంటీన్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.రూ.65 లక్షలతో భవన నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అన్న క్యాంటీన్ కార్యకలాపాలు ప్రారంభం కాగానే రూ.5కే టిఫిన్, భోజనం పేదలకు అందించనున్నామని తెలిపారు.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ముత్తుకూరు, పొదలకూరులో అన్న క్యాంటీన్లు నిర్వహించడం జరిగిందని తెలిపారు.వైసీపీ అధికారంలోకి రాగానే వాటిని ఎత్తేసిందని పేదవాడికి అందువల్ల అపారమైన నష్టం వాటిల్లిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం వచ్చాక మొదటి విడతలో ముత్తుకూరులో క్యాంటీన్ ఏర్పాటు చేసుకుంటున్నా మన్నారు.ముత్తుకూరు ప్రాంతంలో పెద్దసంఖ్యలో పరిశ్రమలున్న నేపథ్యంలో వేలాది మంది కార్మికులు ఉంటున్నారు అని స్థానికులతో పాటు కూలీలు, కార్మికుల ఆకలిని ఈ అన్న క్యాంటీన్ తీర్చనుందన్నారు. తమిళ నాడులో ఒక సంప్రదాయం ఉందని, డీఎంకే చేపట్టిన

2లో

పథకాలను అన్నా డీఎంకే కొనసాగించదు.అన్నా డీఎంకే ప్రారంభించిన స్కీములను డీఎంకే ముందుకు తీసుకెళ్లదు అన్నారు.కానీ పేదల ఆకలిని తీరుస్తున్న అమ్మ క్యాంటీన్ల విషయంలో మాత్రం ఈ సంప్రదాయానికి స్వస్తి పలికి డీఎంకే ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు.ఏపీలో మాత్రం మీ బిడ్డ ను అని చెప్పుకునే జగనన్న అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ తొలగించి పేదల పొట్టపై కొట్టడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తం అన్న క్యాంటీన్లు పునఃప్రారంభమయ్యాయి అని గుర్తు చేశారు. అనంతరం గొల్ల వీధి గిరిజన కాలనీలో ఆయన పర్యటించారు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పార్టీ పుస్తకాలు, నోట్స్ లు పెన్నులు పెన్సిల్స్ అందజేశారు. అలాగే అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు

యుద్ధాలు మానవ వినాశనానికి కారకాలు 2లో

దేశంలో ఐటీఐల అప్‌గ్రేడ్‌కు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?: ఎంపి వేమిరెడ్డి 4లో

దళితవాడపైదాడి..అట్రాసిటీ కేసు నమోదు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంతెల్లగుంటలోప్రేమ వ్యవహారమైదళితవాడపై అగ్రవర్ణాలవారుజరిపినదాడి విషయంలోమంగళవారంరాత్రి ఎస్సీ,ఎస్టీఅట్రాసిటీకేసునమోదు చేసినట్లు బిట్రగుంట ఎస్సై నక్కా ప్రభాకర్ తెలిపాడు.తెల్లగుంట దళితకాలనీకి చెందిన యువకుడు సిద్దన పాలెం బీసీ సామాజిక వర్గానికిచెందినయువతిప్రేమ వివాహం చేసుకుని మేజర్లయిన తమకు రక్షణ కల్పించమని జిల్లా ఎస్పీని కలిశారు.సమీప దిశా పోలీస్ స్టేషనుకు వారి పెద్దలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం పోలీసులు పంపివేశారు. ఆ క్రమంలో సిద్దం పాలానికి చెందిన సుమారు 30మంది మారణాయుధాలతో తెల్లగుంట దళితవాడపై దాడి చేసి,కులంపేరుతో దూషించారన్నారు. పిల్లలు,మహిళలపై విచక్షణ రహితంగా దాడి చేశారని బిట్రగుంట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 77/ 25 ఎస్సీఎస్టీ అమ్మెండ్మెంట్ యాక్ట్ 2015 గా అట్రాసిటీకేసు నమోదయింది. బాధిత దళిత కుటుంబాలను బుధవారం సిపిఎం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, తుమ్మలవెంకయ్య, రాధాకృష్ణ పరామర్శించారు. దళితులపైదాడి అమానుషమని, పోలీసులు కేసు నమోదుచేసి చేతులు దులుపు కోకుండా బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండు చేశారు.

ఆకట్టుకున్న కళాజాత

- సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం కోరుతూ..
- ప్రారంభమైన ప్రజానాట్యమండలి కళాజాత
- కళాకారుల డప్పు మోతలు, విప్లవ గేయాలు, నృత్యాలు, నినాదాలు

విశాలాంధ్ర-కందుకూరు: 100 సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగింది సీపీఐ. స్వాతంత్రానికి ముందు తదుపరి భారతదేశంలోని పేద బలహీనవర్గ కార్మిక కర్షక రైతు కూలీ విద్యార్థి యువజన మహిళల హక్కుల సాధన సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలతో ముందుకు సాగుతున్న సిపిఐ. 25వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో ఈనెల 20 నుండి 25 వరకు జరుగుతోంది. దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రకాశం పునాది. ప్రకాశం జిల్లాలోని కొత్త పట్టణం రాజకీయ పాఠశాల ప్రకాశం జిల్లాలోని సందర్భంగా ఒంగోలులో మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో మహాసభల విజయవంతంకై ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్య ప్రజానాట్యమండలి నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో కళాజాతా ప్రారంభమైంది.

2లో

అరుణోదయ వార్షికోత్సవ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి :అరుణోదయ క్లాత్ మార్కెట్ 44వ వార్షికోత్సవ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు మార్కెట్ కమిటీ ప్రతినిధులు, వ్యాపార స్తులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు. కావలి కీర్తి ప్రతిష్టలు పెంచడంలో దివంగత దొడ్ల రామచంద్రారెడ్డి, ఆర్యవైశ్యుల పాత్రఎన లేనిదని కొనియాడారు. జవహర్ భారతిని స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు కావలి పట్టణాన్ని నిలయం చేసిన వ్యక్తి దొడ్ల రామచంద్రారెడ్డి అని, అలాగే 44 ఏళ్ళ క్రితమే వస్త్ర వ్యాపారానికి కాంప్లెక్స్ స్థాపించి, మినీ ముంబైగా పేరు ప్రఖ్యాతులు వైష్యులు తీసుకు రావడం జరిగిందని తెలిపారు. అందరి ఆతరాభి మానాలు చూరగొంటూ వస్త్ర వ్యాపారం ఇలాగే దినదినాభివృద్ధి జరగాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, బిజెపి నాయకులు కందుకూరి సత్యనారాయణ, సివిసి సత్యం, సుధీర్, తదితరులు పాల్గొన్నారు..

పేదలకు రూ.5కే టిఫిన్, భోజనం

(మొదటి పేజీ తరువాయి)

చాక్లెట్స్ వాటిని పంపిణీ చేశారు. అనంతరం గిరిజనులతో ఆయన మాట్లాడుతూ పాడై పోయిన ఇళ్లను తొలగించి కొత్త ఇల్లు నిర్మించాలని గిరిజనులు ఆయన త్వరగా అందుకు ఆయన వాటిని పరిశీలించేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పి4 కింద సర్వేపల్లి నియో జకవర్గంలో పరిశ్రమలన్నీ అనుకూలించి గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాజిరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాయకులు మునుకురు రవికుమార్ రెడ్డి, ఈదురు రామ్ ప్రదీప్ రెడ్డి, బోలిగర్ల శ్రీనివాసులు, సుంకర శ్రీనివాసులు, అక్కయ్య గారు ఏడుకొండలు, శంకర్, పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పల్లికొండ సీనయ్య,శ్రీధర్ రెడ్డి,కొత్తపల్లి రమేష్ కుమార్, సతీష్ నాయుడు, బొబ్బేపల్లి అంకయ్య, పల్లాలరవి, పల్లాల కృష్ణయ్య, రాగాల శివకృష్ణ, పబ్బారెడ్డి గోపాలకృష్ణారెడ్డి, జనార్ధన్, శోభన్, దాసరి రమేష్, పట్ట రమేష్, దండు శ్రీను, పెంచలయ్య, కరిముల్లా, సన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

హిరోషిమా డే యుద్ధాలు మానవ వినాశనానికి కారకాలు

విశాలాంధ్ర-కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కలు గోలమ్మ పేట, 8వ వార్డు లోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హిరోషిమా డే జరిగింది..ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారుప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జపాన్‌లోని హిరోషిమాపై అమెరికా అణు బాంబు దాడి అమానుషమని, లక్షలాదిమంది మరణించారని, యుద్ధాలు మానవ వినాశనానికి కారకాలని వివరించారు.మనోహరరెడ్డి మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ లొంగలేదని అమెరికా హిరోషిమాపై ఆగస్టు6 అణుబాంబు ఉపయోగించిందని,దీని వల్ల చరిత్రలో ఎన్నడూ చూడని మానవ వినాశనం జరిగిందని,కనుకమానవ వికాసానికి శాంతి అవసరం అన్నారు.తాతిరెడ్డి మాట్లాడుతూ యుద్ధాలు మానవ వినాశనానికి కారకాలని, స్త్రీలు, బాలలు, వృద్ధులు అనే తారతమ్యం లేకుండా మరణిస్తారన్నారు. హిరోషిమాపై "లిటిల్ బాయ్" అనే అణు బాంబును,నాగసాకిపై "ఫ్యాట్ మ్యాన్ " అనే అణు బాంబును అమెరికా అమానుషంగా ప్రయోగించారు. అమాయకుల మారణ హోమానికి కారణం అయిందని , యుద్ధం వలన కలిగే నష్టాలు మానవ, ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరంగా ఉంటాయన్నారు. మాలకొండారెడ్డి మాట్లాడుతూ హిరోషిమాపై అమెరికా చేసిన అమానుష అణుబాంబు దాడిని పురస్కరించుకుని ఆగస్టు 6న ప్రతి సంవత్సరం హిరోషిమా దినోత్సవాన్ని జరుపుకుంటామని, అణుబాంబు అనేది భారీ విధ్వంసక శక్తి కలిగిన ఆయుధం అని, నేటి కాలంలో అణుబాంబులు ప్రయోగిస్తే దేశ దేశాలే నాశనం అవుతాయని, ప్రజల నుండే శాంతి సందేశాలు పంపించాలనేదే ఈసమావేశాల ఉద్దేశమన్నారు.

విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



విశాలాంధ్ర -మనుబోలు: విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మనుబోలు పోలీస్ శాఖ విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని అక్కంపేట, పిడూరు పాఠశాలలో మార్కద్రవేల వారంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎలాంటి డ్రగ్స్ కు అలవాటు పడకుండా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కు అలవాటు పడితే భవిష్యత్తు ఉండదని తెలిపారు. మత్తు పదార్థాల వల్ల తీవ్ర అనారోగ్యం పాలు కూడా అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మాధవరావు ,ముఖేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాత

(మొదటి పేజీ తరువాయి)

ఒంగోలులో ప్రారంభమైన ప్రజానాట్యమండలి కళాజాత బృందం కందుకూరు పట్టణానికి మంగళవారం చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజానాట్యమండలి కళాజాతకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాజాత బృందం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఆర్టీసీ బస్టాండ్ పామూరు రహదారిలో డప్పుల మోతతో విప్లవ గేయాలతో కోలాటంతో నినాదాలతో హోరెత్తించింది. మళ్లీ కందుకూరులో ఎర్రసైన్యం వచ్చిందా అన్న విధంగా ప్రజలను అలరించింది. కమ్యూనిస్టులు అంటేనే ఈ విధంగా ఉంటారు. ప్రజల కోసమే ఉద్యమిస్తారు. కష్టపడతారు అన్న ఆలోచనలను ప్రజల్లో రేకెత్తించారు. ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ఉద్యమించిన ఘనచరిత్ర సిపిఐకే సొంతమన్నారు. అలాంటి సిపిఐ జిల్లా మహాసభలు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది ఇచ్చిన కొత్త పట్టణం లాంటి గ్రామం ఉన్న ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో జరగటం మరల కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి దోహదపడుతుందని అన్నారు. అలాంటి మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత పేద రైతు కూలీలు విద్యార్థులపై ఉందన్నారు. ఈనెల 23న ఒంగోలు నగరంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో 100 సంవత్సరాలుగా నిరంతరం నమ్మిన సిద్ధాంతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా బూర్జువా ప్రభుత్వాల కుట్రలు కుతంత్రాలు ప్రజల కష్టాల గురించి నిరంతరం ఎర్రజెండా అండతో ఆలు పెరగని ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ఉద్యమిస్తూ ప్రజలకు అండగా ఉందన్నారు. అలాంటి ఎర్రజెండా మహాసభలు ఒంగోలు నగరంలో జరుగుతున్న సందర్భంలో విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్, దుర్గాప్రసాద్, ఉప్పుటూరి మాధవరావు, బాల బ్రహ్మచారి, కే.రామ్మూర్తి, కోటేశ్వరరావు, హరిబాబు ,తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మత పెద్ద మౌలానా షేక్ గులాం రసూల్ అకాల మరణం

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం 10వ వార్డు కసాయివీధికి చెందిన ముస్లిం మత పెద్ద మౌలానా షేక్ గులాం రసూల్ అనారోగ్యంతో అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారి భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కసాయి వీధిలోని మసీదు వద్ద నుండి వైకుంఠపురంలోని స్మశానం వరకు వెంట వెళ్లి చివరి ఘట్టం పూర్తి అయ్యేవరకు ఉండి గులాం రసూల్ పై తనకున్న ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన వ్యక్తి రసూల్ అని, ఆయన లేని లోటు తీర్చలేనిదని తెలిపారు. ఆయన బాటలో అందరూ నడవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు..

విద్యా సామాగ్రిని అందజేసిన ఆలా.శ్రీహరి - లక్ష్మి దంపతులు

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం నివాసులు కావలి కాటన్ స్టోర్ నిర్వాహులు ఆలా. శ్రీహరి - లక్ష్మీ వారి మనవడు చిరంజీవి ఆలా.మేధాన్ష్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా ఆర్టిసి బస్ స్టాప్ సమీపంలో గల సాయినాథుని ఆలయంలో,ఆ భగవంతుని సమక్షంలో సంయుక్త సేవా సంస్థకు పది వేల రూపాయలు విలువ కల్గిన విద్యా సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి మేథాన్ష్ తల్లిదండ్రులు ఆలా.రాజశేఖర్-అమూల్య దంపతులు, కుటుంబ సభ్యులు మరియు సంయుక్త సేవా సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు,పిఐ జాఫర్ ఖాన్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తమ మనవడు మొదటి పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేయాలనే ఉద్దేశంతో నేడు సంయుక్త సేవా సంస్థ అందజేసిందని తెలిపారు.సంస్థ సీనియర్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదరిక నిర్మూలన పి4 కార్యక్రమంలో భాగంగా కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి,కావలి ఆర్‌డిఓ ఎం. సన్నీ వంశీక్రిష్ణ సూచనలతో కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలో 23 కుటుంబాలను సంయుక్త సేవా సంస్థ ద్వారా దాతల సహకారంతో దత్తత తీసుకోవడం జరుగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి తన మనవుడి పుట్టినరోజు సందర్భంగా విద్యా సామాగ్రిని అందజేసిన ఆలా. శ్రీహరి - లక్ష్మి దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.అలాగే చిరంజీవి ఆలా.మేధాన్ష్ కి సంయుక్త సేవా సంస్థ ద్వారా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.ఇలాంటి పుట్టినరోజు రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు బాబుకి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్పూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్స్ అయిన 1)చీమలదిన్నె ఆది మాలకొండయ్య, 2)చీమలదిన్నె మాల్యాద్రి మరియు 3)చీమలదిన్నె మాలకొండయ్య@ కొండల రావు గార్ల సూచనల ప్రకారం ప్రకాశం జిల్లా కనిగిరి సబ్.డి., కనిగిరి(మం), శంకవరం పంచాయితీ ఏరియాలోని మాచవరం మజీర, చింతపాలెం గ్రామంలో 490రు పట్టా దాఖలా,**1వ అయిటం:**కోరుమెట్ట సర్వే నెం. 400/సి య.21.90శెంట్లలో 1బి ఖాతా నెం. 382రు దాఖలా య.0.80శెంట్లు లేక 0.323 హెక్టార్లు గల భూమి మరియు **2వ అయిటం:** డిటో సర్వే నెం.400/సిలో య.0.30 శెంట్లుగల భూములు కోర్టు వివాదములో మహా రాజశ్రీ కందుకూరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో ఐ.ఏ. నెం.224/2025 ఓ.యస్. నెం. 20/2025గా దావా పెండింగ్‌లో వున్నదని సదరు దావాలో ఇంజన్‌క్షన్ ఉత్తర్వులు కూడా ఇచ్చియున్నారు. కావున సదరు ఆస్తిపై ఎలాంటి క్రయ విక్రయాలు, లావాదేవీలు గాని జరప రాదని అలా జరిపినయెడల నా క్లయింట్లు తీసు కొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులౌతారని తెలియపరచటమైనది.

షేక్ సుభాని, అడ్వకేట్, బి.ఏ. యల్.యల్.బి.
పాత డోర్.నెం.24-24-67, కొత్త డోర్.నెం.81-14-1213, 13/1 నల్లచెరువు, గుంటూరు-3. సెల్: 9949398737

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం : సూపర్వైజర్ పద్మజ

విశాలాంధ్ర-మనుబోలు: తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని ఐసిడిఎస్ మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ అన్నారు.మనుబోలు మండలంలోని మడమనూరు (బిసి) అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా తల్లి పాలను బిడ్డలకు అందజేయడం వలన చిన్నారులకు పోషక విలువలు పెరిగి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. అంగన్వాడీ టీచర్లు తల్లులు ఇళ్లను విజిట్ చేస్తూ తల్లిపాల విశిష్ట పై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.అదేవిధంగా ప్రభుత్వం వైద్యశాలలో కూడా తల్లిపాల విశిష్టతపై అనేక కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది చెప్పారు. తల్లులు కూడా శ్రేష్టమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు: రాజేశ్వరి,జ్యోతి, ఉమా, కాంతమ్మ,ఎం ఎల్ హెచ్ పి సుప్రజ,మహిళా పోలీస్ భవాని ,ఏఎన్ఎం, ఆయాలు ,గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే ముద్దు... డబ్బా పాలు వద్దు.. సూపర్వైజర్ సునీత

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : తల్లిపాలు ముద్దు.. డబ్బా పాలు వద్దు అని అంగన్వాడి సూపర్వైజర్ సునీత అన్నారు. బుధవారం కొండసముద్రం అంగన్వాడి సెంటర్ లో ప్రపంచతల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం సీడీపీఓ మాధవిలత సూచనల మేరకు కొండసముద్రం అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లి పాలవారోత్సవాలు కార్యక్రమం జరపాలన్నారు.పుట్టిన బిడ్డకు అరగంట లోపు ముర్రు పాలు పట్టించాలని అన్నారు.తల్లి పాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దామని అన్నారు. తల్లి పాలు బిడ్డ హక్కు అని, తొలి టీకా జీవితానికి కవచం అని అన్నారు. ఆరోగ్య భవితకు బలమైన పునాది తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా రక్షణ లభిస్తుందని అన్నారు. తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ పోషకాహారం, అమృతం లాంటివని అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, ఏఎన్ ఎం పద్మ, ఆశ, ఎఎల్ హెచ్ పీ సురేఖ, అంగన్వాడీ కార్యకర్తలు శిరీష, శిరోమణి జయలక్ష్మి, తల్లులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల రికార్డులు ప్రైవేటు పేర్లు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని ఈపూరులోని విరూపాక్షేశ్వర స్వామి ఆలయ భూముల లో రెవిన్యూ రికార్డుల్లో ప్రైవేటు వ్యక్తుల పేర్లు ఉన్నాయని వాటిని సవరించాలని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి తాసిల్దార్ స్వప్నను కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన భాస్కర్ రెడ్డి తాసిల్దార్ స్వప్న కలిసి విరూపాక్ష స్వామి ఆలయ భూములకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వే కారణంగా అడంగల్ లో ప్రైవేట్ వ్యక్తుల పేర్లు రెవిన్యూ అధికారులు రాయడం జరిగిందని వీటిని విచారించి ఆలయ భూములను తిరిగి ఆయా సర్వే నంబర్లు రాయాలని ఆయన కోరారు. సర్వే నెంబర్లు 460, 465, 467, 468,470, 475, 597, 840 సర్వే నెంబర్లలోని స్వామివారి భూములకు సంబంధించి అడంగల్ లో ప్రైవేటు వ్యక్తుల పేర్లు రావడం వల్ల ఆలయ ఆస్తులకు గండి పడే అవకాశం ఉంటుందని కావున వాటిని సరి చేయవలసిందిగా తాసిల్దార్ను కోరడం జరిగిందని ఆయన తెలిపారు. ధూప దీప నైవేద్యాలు కింద పూజారులకు పని వాళ్లకు ఇచ్చిన భూములతో కలిపి ఆలయానికి 148 ఎకరాలు ఉందని ఆయన తెలిపారు. దీంతో తాసిల్దార్ స్వప్న స్పందిస్తూ త్వరలో తమ సిబ్బందిని పంపించి రిసర్వే చేయించి పగడ్బందీగా అడంగల్ లో పేర్లు సవరించేస్తామని ఆమె తెలిపారు.

ఉయ్యాలపల్లిలో నేదురుమల్లి

విశాలాంధ్ర-కలువాయి : మండలంలోని ఉయ్యాలపల్లిలో గాలం రవి గృహప్రవేశానికి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి విచ్చేసి రవినీ ఆశీర్వదించాడు. ఆయన పాటు కలువాయి జడ్పీటీసీ అనిల్ కుమార్ రెడ్డి, సర్పంచ్ పరదేశి వైసీపీ నేతలు గొంగటి కార్తీక్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం- సౌజన్య

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాపూరు మండలం వేపినాపి సేక్టార్ పరిధి లోని రాందేవ్ పల్లి అంగన్వాడి కెం ద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలలో బాగంగా జరుగుతున్న కార్యక్రమంలో బుధవారం రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సునంద పర్యవేక్షణలో సేక్టార్ సూపర్ వైజర్ సౌజన్య అద్వార్యాన జరిగిన కార్య క్రమంలో సౌజన్య మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు పాలు తాగిస్తే అమృతం లాగా పనిచేస్తాయని, తల్లి పాలల్లో రోగనిరోధక శక్తి ఉంటుందని తెలిపారు. తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని, తల్లి పాలే బిడ్డకు వరం అని, పసికందు మెద డు చురుకుగా పని చేయడంతో పాటు జ్ఞాపక శక్తి పెరుగుతుందని, తల్లి పాల విశిష్టతను తెల్పారు. నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని,తల్లి పాలు బిడ్డకు వరమన్నారు.అ నంతరం శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భార్గవి, అశ వర్కర్,తల్లులు,గర్భవతులు,బాలింతలు,అంగన్వాడిటీచర్స్‌పాల్గొన్నారు

బిడ్డకు తల్లి ముర్రుపాలే అమృతం : బి.రాధిక

తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ జి.సునంద ఆదేశాలు మేరకు రాపూరు సెక్టార్ పరిధిలోని మల్లమ్మగుంట అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ బి.రాధిక మాట్లాడుతూ పుట్టిన వెంటనే వచ్చే పాలను ముర్రుపాలు లేదా కొలస్ట్రం, పసుపుపచ్చని పదార్థం లేక మొదటి వ్యాధి నిరోధక టీకాను అరగంట లోపల లేదా గంట లోపు వేయాలన్నారు.ఆలస్యమైతే బిడ్డ నిద్రపోతాడు. పాలిచ్చేటప్పుడు తల్లి ప్రశాంతంగా ఇవ్వాలి. ఆరోగ్యవంతమైన తల్లి 750 మిల్లీ లీటర్లుపాలను రోజుకు ఇస్తుంది. తల్లిపాలు వలన బిడ్డకు లాభాలు తల్లిపాలు త్రాగడం వలన ముఖకవ ళికలు చక్కగా వస్తాయి ఎనిమిది ఐక్యూ వస్తుంది. బిడ్డకు తల్లికి అవినాభావ సంబంధం వస్తుంది. బిడ్డకు పాలిస్తే క్యాన్సరు రొమ్ము క్యాన్సరు ఇలాంటి వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఉమా, శ్రీదేవి, స్వర్ణ, అమరావతి రామ మరియు ఏఎన్ఎంలు హరిత సురేఖ మరి యు ఆయమ్మ, తల్లులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడి ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ముత్తుకూరు మండలం పిడత పోలూరు సెక్టార్ పరిధి వల్లూరు అంగన్వాడీ కేంద్రంలో జనరల్ కేటగిరి కింద అంగన్వాడి ఆయా పోస్టు ఖాళీగా ఉందని దానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రాజ్యలక్ష్మి, ఇంచార్జి సూపర్వైజర్ రంగమ్మలు బుధవారం కోరారు. ఈ ఆయా పోస్టుకు 21 సంవత్సరములు నుండి 35 సంవత్సరాల లోపు మహిళ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే స్థానికంగా కోడలై ఉండాలని కోరారు. ఈనెల 26వ తేదీలోగా తమ దరఖాస్తులను ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారికి సమర్పించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.

ఉపాధి హామీ పనులు తనిఖీ చేసిన డ్వామా పీడీ గంగాభవాని

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని చీపినాపి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను నెల్లూరు జిల్లా డ్వామా పీడీ గంగాభవాని తనిఖీ చేశారు. చీపినాపి గ్రామంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులు వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని హార్టికల్చర్ ద్వారా నిమ్మ మొక్కలు నాటిన రైతు పొలాన్ని సందర్శించారు. నిమ్మ చెట్లు ఏ నర్సరీ ద్వారా తీసుకు వచ్చారని ఏపీఓ సునీల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తోపు గుంటలో క్యాటిల్ ట్రఫ్ (పశువుల నీటితొట్టె)ను పరిశీలించారు. మండలంలో ఉపాధి కూలీలను ఇంకా పెంచాలని సిబ్బందికి తెలియజేశారు. వీరితో పాటు ఏపీ ఓ సునీల్, ఈసి ఉమాదేవి,టెక్నికల్ అసిస్టెంట్ నరసింహా, వినోద్, బి ఎఫ్ టి ఏడుకొండలు పాల్గొన్నారు.

యస్‌సి, యస్‌టి కాలనీలలో డ్రాపౌట్, బడి ఈడు పిల్లలు బడికిలో వుండాలి

విశాలాంధ్ర-కావలి : ప్రభుత్వం వారు తీసుకోంటున్న అధునాతన మైన విద్యను పేద పిల్లలందరూ అందకొనే విధంగా ఆయా మండల విథ్యాధికారులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్లు చేపట్టి యస్. సి అండ్ యస్. టి కాలనీలలో వున్న పేద పిల్లందరికి విద్యను అందించి వారిని చైతన్య వంతులు గా చేయాలి అని జిల్లా యస్. సి అండ్ యస్. టి. మానిటరింగ్ విజిలెన్స్ కమిటి సభ్యులు ఐ. సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. తద్వారా ఆయా కాలనీలు అభివృద్ధి బాటలో వుంటాయని కూడా తెలిపారు.

అంగన్వాడీ వర్కర్, అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : కందుకూరు ప్రాజెక్ట్ పరిధిలో నివలేటివారిపాలెం మండలంలో అంగన్వాడీ సహాయకుల ఖాళీ ల భర్తీకి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని కందుకూరు ఇసీడీఎస్ సీడీపీఓ మాధవిలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడేవారిపాలెం-1ఎస్ సీ ,పోకూరు -2 బిసీ -డి,రామచంద్రాపురం జనరల్‌కు కేటాయించిన పోస్టులు ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఈనెల 26 సాయంత్రం లోపల అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఆమె తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు సీడీపీఓ ఐ.సి.డి.ఎస్ కందుకూరు ప్రాజెక్ట్‌లో దరఖాస్తు చేసుకోవలెనని తెలియజేశారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన సీడీపీఓ మాధవి లత

విశాలాంధ్ర - ఉలవపాడు : కందుకూరు నియోజకవర్గ పరిధిలోని గుడ్లూరు,ఉలవపాడు,లింగసముద్రం మండలాల పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు 13 ఖాళీలకు అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఉలవపాడు ప్రాజక్ట్ సీడీపీఓ మాధవి లత ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడ్లూరు మండల పరిధిలో 6, లింగసముద్రం పరిదిలో 1, ఉలవపాడు పరిధిలో 5 ఖాళీలు ఉన్నాయి. వాటికి ఈ నెల 5 నుండి 26వ తేదీ లోపు పూర్తి చేసిన దరఖాస్తులు సీడిపిఓ కార్యాలయం ఉలవపాడులో సమర్పించి తగు రసీదు తీసుకోవాలని తెలిపారు.

మనుబోలులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర -మనుబోలు: స్థానిక మనుబోలు రైతు సేవా కేంద్రం నందు పొలం తెలుస్తుంది కార్యక్రమం బుధవారం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి పరీక్షా ఫలితాలు అనుగుణంగా రసాయనిక ఎరువలను వాడాలని రైతులకు తెలియజేశారు. అలాగే భూమిలో కరిగిని స్థితిలో ఉన్న భాస్వరం, మరియు పొటాష్, సెల్యూబరైజింగ్ బ్యాక్టీరియాను ఎకరానికి 50 ఎంఎల్ చొప్పున పశువుల పేడలో కలిపి వాడినట్లయితే రసాయనకు ఎరువులు వాడకాన్ని తగ్గించవచ్చుని రైతులుకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కె. శివయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐల అప్‌గ్రేడ్‌కు తీసుకుంటున్న చర్యలేంటి?:ఎంపి వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దేశంలో ఉన్న పారిశ్రామిక శిక్షణ సంస్థలల ఆధునికీకరణకు కేంద్రం తీసుకుంటున్న చర్యలు ఏమిటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం లోక్‌సభలో ఈ మేరకు ఐటీఐలకు సంబంధించి పలు వివరాలపై ఆరా తీశారు. దేశంలో ప్రస్తుతం ఎన్ని పారిశ్రామిక శిక్షణా సంస్థలు ఉన్నాయని వివరాలు కోరారు. వీటిని అభివృద్ధి చేసేందుకు నీతీ ఆయోగ్ చేపడుతున్న చర్యలు వివరించాలన్నారు. ఐటీఐలను పరిశ్రమ చాంబర్లు, కంపెనీలకు అప్పగించే ప్రతిపాదన ఉందా అని ప్రశ్నించారు. వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రావ్ ఇందర్‌జిత్ సింగ్ సమాధానంఇస్తూ. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ దేశంలో ఉన్న ఐటీఐల ద్వారా యువత కోసం క్రాఫ్ట్స్‌మెన్ శిక్షణ పథకాన్నిఅమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం, దేశవ్యాప్తంగా 14,615 %×ు×%లు ఉండగావాటిలో 3,316 ప్రభుత్వ ఐటీఐలు,11,299 ప్రైవేట్ ఐటీఐలు పనిచేస్తున్నాయని వివరించారు.నీతీ ఆయోగ్‌నైపుణ్యాభివృద్ధి రంగంలో దీర్ఘకాలిక విధానాల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యూహాత్మక, సాంకేతిక మార్గదర్శకత్వాన్ని అందిస్తోందని చెప్పారు. జనవరి 2023లో, నీతీ ఆయోగ్ "ట్రాన్స్ఫార్మింగ్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్(ఐటీఐ)" అనే నివేదికను ప్రచురించిందన్నారు. ఈ నివేదిక ద్వారా ఐటీఐల అడ్మినిస్ట్రేషన్, మౌలిక సదుపాయాలు, పాఠ్యాంశాలు, ఫైనాన్సింగ్, రిపోర్టింగ్, రిడ్రెసల్, విద్యార్థి మద్దతు సేవలలో మార్పులకు సంబంధించి ఏడు ప్రధాన అంశాలపై సిఫార్సులను అందించిందన్నారు.దేశంలో వృత్తి శిక్షణ నాణ్యతను పెంపొందించేలా పారిశ్రామిక శిక్షణ సంస్థలను అప్‌గ్రేడ్ చేయడానికి 2025 మే నెలలో, కేంద్ర కేబినెట్ ఒక జాతీయ పథకాన్ని, ఐదు జాతీయ ఎక్సలెన్స్ కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు.ఈపథకం కింద ఐటీఐలలో శిక్షణ నాణ్యతను మెరుగుపరచడం, పరిశ్రమలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, పరికరాలను ఆధునీకరించడం, ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాల్లో దీర్ఘకాలిక,స్వల్పకాలిక కోర్సులను ప్రవేశపెట్టడం, డిమాండ్-ఆధారిత నైపుణ్యం, మెరుగైన ఉపాధి ఫలితాల కోసం పరిశ్రమలతో అనుసంధానాన్ని బలోపేతం చేయడం, వృత్తి విద్యలోశిక్షకులు, నాయకత్వం కోసం జాతీయ నైపుణ్య శిక్షణా సంస్థల సామర్థ్యాన్ని పెంచడం వంటివి చేపడతారన్నారు. ఈ పథకాన్ని యాంకర్ ఇండస్ట్రీ పార్టనర్స్ లభాగస్వామ్యంతో ఏర్పడిన ప్రత్యేక ప్రయోజన కార్యక్రమంద్వారా అమలు చేస్తామన్నారు.

అవ్వారు శ్రీధర్‌కు ఎక్స్ రే అవార్డు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 44 సంవత్సరాల నుండి ప్రతిష్టాత్మకంగా ఎక్స్ రే అవార్డులు బహూకరణఎక్స్ రే విజయవాడ వారు నిర్వహిస్తున్నారు.ప్రతి సంవత్సరం ఒక ప్రధాన కవితా అవార్డు,పది ఉత్తమ కవితా అవార్డులు బహూకరిస్తారు.అత్యున్నతంగా సభను నిర్వహించడంలో ఎక్సరే టీం కు ప్రత్యేకత కలదు. అటు తర్వాత ప్రతి సంవత్సరం ఎక్సరేలో బహుమతి పొందిన కవితలతో ఒక సంకలనముగా పుస్తకం వేస్తారు. కవులు ఎక్స్ రేలో అవార్డుని పొందటం సంతోషంగాప్రతిష్టాత్మకంగా భావిస్తారు. 44వ జాతీయ స్థాయి ఎక్స్ రే పోటీలలో నెల్లూరు జిల్లా అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి అవ్వారు శ్రీధర్ బాబు కవిత ఉత్తమ కవితగా ఎన్నిక కావడం అభినందనీయం. అదేవిధంగా 2021 సంవత్సరంలో 2022 సంవత్సరం లోనూ కూడా అవ్వారు శ్రీధర్ బాబు కవితకు ఉత్తమ కవితా అవార్డు లభించడం సంతోషం. ముచ్చటగా మూడోసారి తన కవిత ఉత్తమ కవితగా ఎన్నిక కావడంపై అరసం సాహితీ మిత్రులు డా గంగిశెట్టి శివకుమార్,డా పెరుగు రామకృష్ణ,డా కరుణశ్రీ అవ్వారు శ్రీధర్ బాబుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

పేదలకు ఇంటిని వేసిన స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని అర్హులైన పేదలందరికీ వెంటనే ఇంటిని వేసిన స్థలాలు ఇవ్వాలని సిపిఐ మండల కమిటీ తీర్మానం చేసింది. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గ కార్యదర్శి తుంగ ఏడుకొండలు మాటాడుతూ మండలంలో ప్రాజెక్టులు వచ్చే తప్ప పేదలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరకలేదన్నారు. దీంతో పేదలైనటువంటి వారు నిరంతరం ఉపాధి కొరకు అనేక కూలి పనులు చేసుకుని చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి పేదవాడికి మండలంలో సర్వే నిర్వహించి ఇటు వివేతుల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 7వ తేదీ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ముజీబ్ భాష, నాయకులు చెముడు గుంట వెంకట రమణయ్య, సూర్యనారాయణ, శ్రీహరికోట కృష్ణయ్య, దాసరి ప్రసాద్, రొయ్యల బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రీరామరక్ష

విశాలాంధ్ర-మనుబోలు: తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రీరామ్ రక్షగా ఉంటుందని ఐసి డియస్ మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ ఆదినారాయణమ్మ తెలిపారు.మనుబోలు మండలంలోని పిడూరు పాలెం ఎస్టి అంగన్వాడి కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా తల్లిపాల విశిష్టతపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ఐ సి డి ఎస్ వెంకటాచలం ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యంగా బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టిస్తే అమృతంలాగా పనిచేస్తాయని,తల్లి పాలలో శక్తి ఉంటుందని తెలిపారు.తల్లిపాలే బిడ్డకు వరమని మెదుడు చురుకుగా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆదినారాయణమ్మ, అంగన్వాడీ టీచర్లు బి.సంపూర్ణ, ఎం.సుబ్బమ్మ, టి.రాధా, ఎం.ముత్యాలమ్మ, కె. రమణమ్మ,టి.రమణమ్మ,ఏ.కల్పన తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలులో స్కాలర్ మెమోరియల్ ట్రస్ట్ మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-కావలి : సబ్ జైలులో స్కాలర్ మెమోరియల్ ట్రస్టు మెడికల్ క్యాంపును బుధవారం నిర్వహించింది. ఈ క్యాంపులో డాక్టర్. సి. హెచ్. రవికాంత్ మాట్లాడుతూ చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మంచి ప్రవర్తనతో నడచుకొని సమాజంలో గౌరవం గా జీవించాలని తెలిపారు. ఆరోగ్యంగా వుండాలని అక్కడ వున్న ఖైదీలకు తెలిపారు. అనంతరం అక్కడ వున్న ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో కావలి మండల న్యాయసేవాధికారిక సంస్థ లీగల్ ఎయిడ్ మెంబరు ఐ. సాయి ప్రసాద్, లోక్ అదాలత్ సభ్యులు యం. మాలకొండారెడ్డి,,పి యల్ సి. హెచ్ అశోక్, జైలు సూపరిన్ డెంట్ చిన సుబ్బయ్య, జైలు సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తల కుటుంబాలకే విఆర్‌ఎంసి హైస్కూల్ పరిమితం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :టిడిపి కార్యకర్తల కుటుంబాలకు మాత్రమే విఆర్‌ఎంసి హైస్కూల్ పరిమితమని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాత్రికేయ సమావేశంలో మాట్లా డారు. ఈ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుంది. కూటమి ప్రభుత్వ విధానాలతో పూర్తిగా లా అండ్ ఆర్డర్ భ్రష్టు పట్టాయి.సామాన్యుడు బయట తిరగాలంటే టిడిపికి ఓటు వేసిన వారై ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా ఒక పార్టీ కార్యకర్తల పిల్లలకు మాత్రమేఒక ప్రభుత్వ పాఠశాలలో సీట్లు కేటాయించ డమనేది.. బహుశ దేశ చరిత్రలో ఎన్నడు జరగలేదు.ఇలా మొత్తం 1063 మంది టిడిపి కార్యకర్తల పిల్లలకు విఆర్ మున్సిపల్ స్కూల్లో అడ్మిషన్లు కేటాయించడం జరిగిందన్నారు. వాస్తవ పరిస్థితులు గమనించినట్లయితే.. విఆర్‌సి మునిసిపల్ స్కూల్ పరిధికి సంబం ధించిన ఏరియాలో నివాసం ఉంటున్న పిల్లలకు మాత్రమే సీట్లు కేటాయించాలన్న విషయం ప్రభుత్వనిబంధనల్లో ఉందన్నారు. ఈరోజు మంత్రి నారాయణ నిబంధనలను ఉల్లంఘించి వీఆర్సీలో తమ కార్యకర్తల పిల్లలకు మాత్రమే సీట్లు కేటాయించుకున్నారని ఆరోపించారు. ఇలా టిడిపి కార్యకర్తల పిల్లలకు మాత్రమే సీట్లు కేటాయించి అక్కడ స్థానికులు అడ్మిషన్ల కోసం వస్తే నో అడ్మిషన్ బోర్డు పెట్టి వెనక్కి పంపారన్నారు.సచివాలయాలు, పోలింగ్ బూతుల వారీగా,డేటా తెప్పించుకుని.. 264 మంది టిడిపి నేతలు సిఫారసు చేసిన వారికే మంత్రి నారాయణ విఆర్ మున్సిపల్ స్కూల్లో సీట్లు కేటాయించడం జరిగిందన్నారు.ప్రత్యక్షంగా ఒక పేద విద్యార్థికి సీటు కేటాయించమనిటీచర్స్ ఎమ్మెల్సీగా నేనుసిఫారసు చేస్తేనారాయణటీంతో మాట్లాడుకోవాలని ప్రిన్సిపల్ చెప్పడం శోచనీయమన్నారు. ఇలా మంత్రి నారాయణ విఆర్ మున్సిపల్ స్కూల్లో పేద విద్యార్థులకు సీట్లు కేటాయించారా అంటే అది కూడా లేదు. కార్పొరేట్ స్కూల్లో చదువుతున్న పిల్లలు శ్రీ చైతన్య స్కూల్ నుంచి 32 మంది, రత్నం స్కూల్ నుంచి 28 మందినారాయణ స్కూల్ నుంచి 26 మంది ఇలా కార్పొరేట్ స్కూల్స్‌లో చదువుతున్న669 మందికి విఆర్ మున్సిపల్ స్కూల్లో అడ్మిషన్లు కేటాయించారన్నారు.అలాగే నెల్లూరులో పలు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 418 మంది విద్యార్థులనుతీసుకొచ్చి వారికి అడ్మిషన్లు ఇచ్చారనిఅన్నారు.మంత్రి నారాయణఇది పబ్లిసిటీ కోసమే చేస్తున్నారన్నారు. నెల్లూరు జండా వీధిలో ఏర్పాటుచేసిన పిఎన్‌ఎం బాలికల మున్సిపల్ జూనియర్ కళాశాలకు.. అసలు అనుమతులే లేవన్నారు.4వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయా మున్సిపల్ జూనియర్ కళాశాలల్లో.. టీచింగ్ సిబ్బంది కొరత ఉంటే ఆప్కాస్ ద్వారా అధ్యాపకులను నియమించినట్లు తెలిపారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332